తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# పాత బంగారం

In this series, we would like to bring you golden oldies from early issues of Telugu Velugu, the news journal of the Telugu Literary and Cultural Association. We are indebted to Nehru Cherukupalli garu, who has lovingly preserved these old issues and made them available for republication. Publishing these in this electronic form will, we hope, allow a new generation of Telugu lovers to enjoy these classics.

## కవితాదర్పణము

*Prasad Varanasi (Published Dec.1979)*

ప్రపంచపర్యటన పలుమార్లుగావించిన ప్రవాసాంధ్రుడగు నాకు తెలుగును మించు భాషగాని, తెలుగును మించు భ్రాతగాని కనిపించలేదు. చనువుగా నోదరులపై వ్రాసిన పద్యాలు:

పదుగురు తెలుగులు కలసిన,
పదితీరుల మాటలాడు పద్ధతి కంటెన్,
పదుగురు కలసిన, తెలుగులు
పదిలమ్ముగనుందు రనుచు పలికెద సుమతీ.

తమిళులెచటనున్న తమదారి తమదనే
తత్వమున్నవారు తధ్యముగను;
తెలుగులెచటనున్న తిప్పలచటనుండు;
తీరునేర్పు శ్రీశ! తిరుమలేశ!

---

అమెరికాలో ఆంధ్రులరుదైన అరవయ్యో దశాబ్దం గురించి:

ఆవకాయలేదు ఆంధ్రమ్మదరిలేదు
అడవిబ్రతుకునీది అమెరికాంధ్ర!
అనుచుబలుకునాడు ఆత్మశాంతినిబొంద
గోగులమ్మ భజన గోరెసేతు! (గోగులమ్మ=గోంగూర)

ఈ రోజుల్లో ఏ సాంస్కృతిక కార్యక్రమానికేగినా, ఎవరింటిలో పార్టీ జరిగినా, బీపర్లు తెగవినిపిస్తుంటాయి. ఈ దేశమునకు వలసొచ్చిన వైద్యులలో అధికశాతం మన తెలుగులని విని గర్వించేవారిలో నేనొకణ్ణి. మన వాళ్ళని డాక్టర్లు, డక్టరేతరులు అని రెండు తెగలుగా విభజించవచ్చు. డాక్టరేతరుడనయి, డాక్టర్లపై వ్రాసిన పద్యము:

బీపు బీపుమనెడు బీపర్సు పెండ్లాడి
నిద్రలేకవగచు నీరజాక్షీ (నీరజాక్ష)
వృత్తులందు నీదువృత్తియే మేలులే
విశ్వమందు ఖ్యాతి, విత్తమొంద

Post your comments on this article